విశాలాంధ్ర గోదావరి జిల్లా
ఏలూరు, పశ్చిమగోదావరి

పక్కాగా ఓటర్ల జాబితా సవరణ

జిల్లా కలెక్టర్ పి . ప్రశాంతి

విశాలాంధ్ర-భీమవరం: ఎన్నికల కమిషన్ నిబంధనల మేరకు ఓటర్ల జాబితా సవరణ పక్కాగా నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి తెలిపారు. విజయవాడ ఎన్నికల ప్రధాన అధికారి కార్యాలయం నుండి మంగళవారం ప్రత్యేక ఓటర్ల సవరణ జాబితా కార్యక్రమం - 2024, రాజకీయ పార్టీలు సమర్పించిన క్లెయిమ్‌లు, అభ్యంతరాలు, అనోమలీస్, చనిపోయిన, డూప్లికేట్, బదిలీ చేయబడిన, నకిలీ ఓటర్ల జాబితాల వెరిఫికేషన్, ఎపిక్ కార్డ్ జనరేషన్, తదితర అంశాలపై అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రాష్ట్ర చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్, రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనా సమీక్ష నిర్వహించారు.స్థానిక కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి, జాయింట్ కలెక్టర్ ఎస్.రామ్ సుందర్ రెడ్డి, డిఆర్ఓ కె. క్రిష్ణ వేణి, తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో జనవరి 6 2022 నుండి 78,568 ఓటర్లు తొలగింపులు జరగగా, అన్నింటిని పునఃపరిశీలన చేశామన్నారు. వీవీప్యాట్స్‌ను కూడా ఇంజనీర్లు పరిశీలిస్తున్నట్టు తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్.రామ్ సుందర్ రెడ్డి, డిఆర్వో కె.కృష్ణవేణి, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ కె.సంగీత్ మాధుర్, భీమవరం ఆర్డీవో దాసిరాజు, నియోజకవర్గాల ఈఆర్వోలు, ఎన్నికల సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

పేదలకు మెరుగైన వైద్యం లక్ష్యం

విశాలాంధ్ర- ముసునూరు: ప్రతి పేదవాడికి మెరుగైన వైద్యం అందించాలన్నదే ప్రభుత్వం లక్ష్యమని నూజివీడు శాసన సభ్యులు మేకా వెంకటప్రతాప్ అప్పారావు అన్నారు. మంగళవారం మండలంలోని అక్కిరెడ్డిగూడెంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతిపేద కుటంబానికి కార్పోరేట్ స్థాయిలో ప్రభుత్వంచే వైద్యం అందించాలన్నదే ముఖ్యమంత్రి లక్ష్యమని అన్నారు. సర్పంచ్ పులిబళ్ల లక్ష్మిసత్య నారాయణ మాట్లాడుతూ గ్రామంలోని ప్రజలందరు ఆరోగ్యకరంగా వుండటానికి ఈ పథకం ఉపయోగపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి రాపర్ల కృష్ణకుమారి, వైస్ ఎంపిపి కోటగిరి రాజానాయన, సర్పంచ్ పులిబళ్ల లక్ష్మిసత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

పంచాయతీ కార్మికులకు సన్మానం

విశాలాంధ్ర-పెంటపాడు: పెంటపాడు గ్రామంలో గాంధీ జయంతి పురస్కరించుకుని గ్రామ సచివాలయంలో గ్రామ సర్పంచ్ తాడేపల్లి సూర్యకళ ఆధ్వర్యంలో గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా గాంధీ చిత్రపటానికి సర్పంచ్ తాడేపల్లి సూర్య కళ, ఉప సర్పంచ్ కొవ్వూరు ప్రసాద్ రెడ్డి, ఎంపీటీసీ రెడ్డి సూరిబాబు, గ్రంథాలయ చైర్మన్ కర్రీ వరహాల రెడ్డి, పంచాయతీ కార్యదర్శి రామారావు పూలమాలలు వేశారు. ఈ సందర్భంగా పారిశుద్ధ్య కార్మికులకు, పంచాయతీ సిబ్బందికి సన్మానం చేశారు. తమ శ్రమను గుర్తించి సన్మాన కార్యక్రమం చేసి సత్కరించినందుకు ఎంతో సంతోషంగా ఉందని పారిశుద్ధ్య కార్మికులు, పంచాయతీ సిబ్బంది తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ వార్డు మెంబర్లు, వలంటీర్స్, సచివాలయ సిబ్బంది, ఆశ వర్కర్లు, డ్వాక్రా వర్కర్లు పాల్గొన్నారు.

సమాజాభివృద్ధికి వారధులు జర్నలిస్టులు

విశాలాంధ్ర-ముదినేపల్లి: సమాజాభివృద్ధికి వారధులు జర్నలిస్టులని ఎంపీడీవో పి.మల్లేశ్వరి పేర్కొన్నారు. ముదినేపల్లి మండల కార్యాలయ సమీపంలో ఏర్పాటు చేసిన ఏపీయూడబ్ల్యూజే జెండా స్థూప తొలి వార్షికోత్సవ కార్యక్రమంలో ఎంపీడీవో పి.మల్లేశ్వరి ఏపీయూడబ్ల్యూజే జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ముదినేపల్లి జర్నలిస్టులు ఎలాంటి వివాదాలకు పోకుండా అందరూ ఐక్యంగా ఉండి ప్రజా సంక్షేమాభివృద్ధికి అధికారులను ప్రజాప్రతినిధులను సమన్వయంతో ఉండడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు సిహెచ్ నాగరాజు, ఏపీయూడబ్ల్యూజే ఉమ్మడి కృష్ణాజిల్లా సంయుక్త కార్యదర్శి వి. విజయకుమార్ , ఉమ్మడి కృష్ణాజిల్లా ఎలక్ట్రానిక్ మీడియా సంయుక్త కార్యదర్శి ఎస్ శ్రీనివాసరావు, ప్రెస్ క్లబ్ ఉపాధ్యక్షులు టీ సంపత్ కుమార్, సభ్యులు జి చంద్రశేఖర్, పి నందీశ్వరరావు, ఎం. సత్యనారాయణ , భుజంగరావు, బి శివరాజ్, ఏఓ రమణబాబు, సిబంది ప్రసాద్, మహేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి పోటీలకు ఇద్దరు విద్యార్థుల ఎంపిక

విశాలాంధ్ర - ఉంగుటూరు : ఉంగుటూరు మండలం కైకరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు రాష్ట్ర స్థాయి క్రీడా పోటీలకు ఎంపికయ్యారు.ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ అధ్వర్యంలో భారతీయ విద్యభవన్, పెద్ద తాడేపల్లి లో జరిగినట్టువంటి జిల్లా స్థాయి అథ్లెటిక్స్ పోటీలలో పాల్గొని అండర్ 14 బాలికల విభాగం లో, షాట్ పుట్ విభాగం లో ,ప్రథమ స్థానం, డిస్కస్ త్రో విభాగం లో ద్వితీయ స్థానం సాధించిన ఉల్లిబోయిన మేరీ రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యరు. అండర్ 17 బాలురు విభాగంలో 3 కిలో మీటర్ల పరుగు పందెం లో మాన్యం ఆంజనేయ స్వామి ద్వితీయ స్థానం సాధించి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక అయ్యారని ,పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు గుళ్ల ప్రసాదరావు తెలిపారు.రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక అయిన విద్యార్థులకు శిక్షణ ఇచ్చిన వ్యాయామ ఉపాధ్యాయులు నాగసుధ, పాపాయమ్మలను ఉపాధ్యాయులు, పేరెంట్స్ కమిటీ సభ్యులు, గ్రామస్తులు అభినందించారు.

ప్రతిష్టాత్మకంగా జగనన్న ఆరోగ్య సురక్ష

విశాలాంధ్ర-టీ నరసాపురం: టీ నరసాపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, కేతవరం వైఎస్ఆర్ విలేజ్ క్లినిక్ పరిధిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం మంగళవారం విజయవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా డెంగ్యూ, మలేరియా, బీపీ, షుగర్ వంటి 9 రకాల రక్త పరీక్షలు నిర్వహించి 150 రకాల మందులు ఉచితంగా పంపిణీ చేశారు. 341 మంది గ్రామస్తులు జగనన్న ఆరోగ్య సురక్ష సేవలను వినియోగించుకున్నారు. ఈ కార్యక్రమంలో డి ఎల్‌పిఓ ఎండి రజావుల్లా, ఎంపీపీ దారబోయిన లక్ష్మీ, సర్పంచ్ తడికలపూడి శివ మాధవి కిషోర్, ఎంపీడీవో మంగా కుమారి, ఎంపిటిసి బొడ్డపాటి రాంబాబు, మండల వైద్యాధికారులు ఫణీంద్ర బాబు, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

- రైతాంగ, కార్మిక వ్యతిరేక విధానాలపై నిరసన
- రైతాంగానికి లిఖితపూర్వకంగా ఇచ్చిన హామీలను అమలు చేయాలి
- సంయుక్త కిసాన్ మోర్చా, కేంద్ర కార్మిక సంఘాల సమన్వయ కమిటీ నాయకుల డిమాండ్

బ్లాక్ డే

విశాలాంధ్ర-ఏలూరు: కేంద్రంలోని మోదీ ప్రభుత్వ రైతాంగ వ్యతిరేక విధానాలను నిరసిస్తూ 2021 అక్టోబర్ 3న ఉత్తరప్రదేశ్‌లోని లకింపూర్ ఖేరిలో శాంతియుతంగా ర్యాలీ చేస్తున్న రైతులపై కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి అజయ్ మిశ్రా కుమారుడు, బీజేపీ గూండాలు సాగించిన హత్యాకాండను ఖండిస్తూ సంయుక్త కిసాన్ మోర్చా (ఎస్.కె.ఎం), కేంద్ర కార్మిక సంఘాల సమన్వయ కమిటీ దేశవ్యాప్తంగా ఇచ్చిన పిలుపులో భాగంగా బ్లాక్ డే గా పాటిస్తూ మంగళవారం ఏలూరు, పాత బస్టాండ్ సెంటర్ లోని డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన చేపట్టారు. సంయుక్త కిసాన్ మోర్చా (ఎస్.కె.ఎం), కేంద్ర కార్మిక సంఘాల సమన్వయ కమిటీల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున నినదించారు. ఈ సందర్భంగా బికేయంయు జిల్లా అధ్యక్షులు బండి వెంకటేశ్వరరావు, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి కె.శ్రీనివాస్, ఐ.ఎఫ్.టీ.యు రాష్ట్ర ఉపాధ్యక్షులు యు.వెంకటేశ్వరరావు, జిల్లా ప్రధాన కార్యదర్శి బద్దా వెంకట్రావు, కాంగ్రెస్ కిసాన్ సెల్ జిల్లా నాయకులు రాజనాల రామ్మోహనరావు, సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి డి.ఎస్.వి.డి ప్రసాద్ ఏఐటీయూసీ జిల్లా నాయకులు కె. కృష్ణమాచార్యులు, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా కన్వీనర్ రాయంకుల లక్ష్మణరావు, ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి పి. రామకృష్ణ మాట్లాడారు. ఢిల్లీ రైతాంగ ఉద్యమం సందర్భంగా ఉత్తరప్రదేశ్ లకింపూర్ ఖేరిలో శాంతియుతంగా ప్రదర్శన చేస్తున్న రైతులను కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి అజయ్ మిశ్రా కుమారుడు ఆశీష్ మిశ్రా కార్లతో తొక్కించి నలుగురు రైతు ఉద్యమకారులను అత్యంత కిరాతకంగా హత్య చేశారన్నారు. హత్యాకాండకు కారణమైన కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి అజయ్ మిశ్రా ను మంత్రి పదవి నుండి బర్తరఫ్ చేయాలని, ఆయన కుమారుడిని, బిజెపి గుండాలను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బికేయంయు, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం, ఆంధ్రప్రదేశ్ కౌలు రైతుల సంఘం, బి.కె.ఎం.యు, కాంగ్రెస్ కిసాన్ సెల్, ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం, ఐ.ఎఫ్.టి యు, సిఐటియు, ఏఐటీయూసీ, చేతి వృత్తిదారుల సమన్వయ కమిటీ తదితర సంఘాల నాయకులు పుప్పాల కన్నబాబు, కడుపు కన్నయ్య, పొటేలు పెంటయ్య, ఎ. అప్పలరాజు,ఆర్ఎస్ డాంగే, పోలా భాస్కర్, బుగ్గల ప్రభాకర్, గేదెల నాగేశ్వరరావు, సామన శ్రీరాములు, బళ్ళ కనకదుర్గా రావు, యర్రా వెంకటే శ్వరరావు, పి నూకరాజు, పి. నాగేశ్వరరావు, జి ఈశ్వరరావు, నూకరాజు, శ్రీను,ఎస్. ప్రసాదు,కే. నాగరాజు, ఎల్ .జయ బాబు,కొర్రి విజయలక్ష్మి, వి.సాయిబాబా, పి.అదిశేషు, యర్రా శ్రీనివాస్, జి. రాంబాబు, డి. వీరినాయుడు, లంకా రామ్మోహన్, కొమ్మన సాంబశివరావు, జె. గోపి,బి. జగన్నాథం, అప్పారావు, గంగారాజు,బి.బద్దరం, కొండమ్మ, రమణ, బండి నాగేశ్వరరావు, నూకరాజు, సురేష్, విజయ,సత్య,సేవాదళ్ సుబ్బారావు, ఉప్పు మురళీకృష్ణ, వాడపల్లి రామారావు,తిరుపతి రంగారావు, సిహెచ్ సీతయ్య జి.కోటేశ్వరరావు, మావూరి శ్రీనివాసరావు,దండిబోయిన చంద్రశేఖర్, జి.మాణిక్యం తదితరులు పాల్గొన్నారు.

ఉండిలో : నూతన వ్యవసాయ నల్ల చట్టాలు రద్దు కోరుతూ శాంతియుతంగా ర్యాలీ నిర్వహిస్తున్న రైతులపైకి కారుతో దూసుకువెళ్ళి నలుగురు రైతులను కిరాతకంగా హత్య చేసిన కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి అజయ్ మిశ్రా కుమారుడు ఆశిష్ మిశ్రాపై చట్టపరమైన చర్యలు తీసుకుని కఠినంగా శిక్షించాలని, ఈదుర్ఘటనలో ప్రధాన కుట్రదారుడుగా వున్న కేంద్ర మంత్రి అజయ్ మిశ్రాను మంత్రి పదవినుంచి బర్తరఫ్ చేసి రైతులకు న్యాయం చేయాలని ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు కోనాల భీమారావు డిమాండ్ చేశారు. ఉండిలో రైతు, కార్మిక సంఘాల ఆధ్వర్యంలో బ్లాక్ డే నిర్వహించారు. ఈ సందర్భంగా భీమారావు మాట్లాడుతూ లఖింపూర్ ఖేరీలో రైతులపై మారణకాండకు బాధ్యులైన వారందరిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. స్వామి నాథన్ కమిషన్ సిఫారసులు అమలు చేసి రైతాంగ ఆత్మహత్యలు నివారించాలని, రైతాంగం పండించే పంటలకు గిట్టుబాటు ధరలు కల్పించాలని, వరి, గోధుమలకు క్వింటాలుకు రూ.2500లు కనీస మద్దతు

ధర చెల్లించాలని డిమాండ్ చేశారు. సిఐటియు జిల్లా అధ్యక్షుడు జెఎన్వీ గోపాలన్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కార్పోరేట్ కంపెనీలకు వత్తాసు పలుకుతూ రైతాంగానికి తీవ్ర హాని తలపెడుతోందన్నారు. ¯, ఆశిష్ మిశ్రా ఇతర దోషులపై కఠిన చర్యలు తీసుకుని రైతులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు కలిశెట్టి వెంకట్రావు, రైతు సంఘం నాయకులు ధనికొండ శ్రీనివాస్, సనపల శ్రీనివాస్, కోన గొల్లయ్య,ఏఐటీయూసీ నాయకులు పున్నాని అప్పారావు, కలిశెట్టి శ్రీను, మంతెన కృష్ణ, నమ్మి రాజు, కోటిపల్లి అచ్చిరాజు, తదితరులు ఈకార్యక్రమానికి నాయకత్వం వహించారు.

భీమవరంలో: మోదీ రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేసి రైతుల మృతికి కారకులైన మంత్రిని పదవి నుండి తొలగించకపోతే రానున్న రోజుల్లో మోదీ తగిన మూల్యం చెల్లించక తప్పదని ఎఐటియుసి జిల్లా కార్యవర్గ సభ్యులు చెల్లబోయిన

రంగారావు, ఎ.పి.రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు చింతకాయల బాబురావు, అఖిలభారత అగ్రగామిక కిసాన్ సభ రాష్ట్ర అధ్యక్షులు లంకా కృష్ణమూర్తి ప్రభుత్వాన్ని హెచ్చరించారు. సంయుక్త కిసాన్ మోర్చా దేశ వ్యాప్త పిలుపులో భాగంగా భీమవరంలో మంగళవారం బ్లాక్ డే నిర్వహించి సిఐటియు కార్యాలయం నుండి ప్రకాశంచౌక్ వరుకు నల్లజెండాలతో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి బి.వాసుదేవరావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో నాయకులు మాట్లాడుతూ 2021 అక్టోబర్ 3న లికింపుర్ ఖేర్ లో శాంతియుతంగా నిరసన చేస్తున్న రైతులపై దుర్మార్గంగా కారుతో తొక్కించి చంపిన ఆశీస్ మిశ్రా బయట తిరుగుతూ ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తున్నారని అన్నారు. రైతులపై పెట్టిన తప్పుడు కేసులు రద్దు చేయాలని, అజయ్ మిశ్రాను బర్తరఫ్ చేయాలని వారు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి జక్కం శెట్టి సత్యనారాయణ, కౌలు రైతు సంఘం జిల్లా కార్యదర్శి మామిడి శెట్టి రామాంజనేయులు, టి యుసిసి జిల్లా ప్రధాన కార్యదర్శి దండు శ్రీనివాసరాజు, పి పి ఎస్ ఎస్ జిల్లా కన్వీనర్ ఎం.వైకుంఠ రావు, రైతు సంఘం నాయకులు చెల్లబోయిన వెంకటేశ్వరరావు,సిఐటియు నాయకులు ఇంజేటి శ్రీనివాస్, బంగారు వరలక్ష్మి, డి.నాగు, డి.త్రిమూర్తులు, ఎం.మునియ్య, కె.సూరి బాబు, బాబురావు, కె. శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

చింతలపూడిలో : చింతలపూడిలో రైతు సంఘాల ఐక్యకార్యాచరణ కార్మిక సంఘాలు ప్రభుత్వ జూనియర్ కళాశాల నుండి ఫైర్ స్టేషన్ సెంటర్ వరకు నిరసన ర్యాలీ చేపట్టారు. ఫైర్ స్టేషన్ వద్ద ఏపీ రైతు సంఘం మండల కార్యదర్శి దొంత కృష్ణ అధ్యక్షతన జరిగిన నిరసనలో ఏపీ రైతు సంఘం మండల అధ్యక్షులు ఎస్.కె కాలేషా, ఏఐటీయూసీ జిల్లా కో కన్వీనర్ తోర్లపాటి బాబు, ఏఐకేఎస్ జిల్లా కార్యదర్శి డి. రంగనాథ్, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఆర్వి సత్యనారాయణ మాట్లాడుతూ కేంద్ర మంత్రి

అజయ్ మిశ్రా ను మంత్రి పదవి నుంచి బర్తరఫ్ చేయాలని, స్వామి నాధన్ కమిషన్ సిఫారసులు అమలు చేసి రైతాంగ ఆత్మహత్యలు నివారించాలన్నారు. రైతులు పండించే పంటలకు గిట్టుబాటు ధరలు కల్పించాలని, వరి, గోధుమ పంటలకు క్వింటాలుకు రూ. 2500లు కనీస మద్దతు ధర చెల్లించాలన్నారు. ఈ కార్యక్రమంలో ముందుగా ఇటీవల మరణించిన ఎమ్మెస్ స్వామినాథన్ మృతికి రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఈ నిరసన కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు కంచర్ల గురవయ్య, నాయకులు బి.సత్యనారాయణ, రైతు సంఘం నాయకులు ఎస్కే జానీ, తాడిగడప మాణిక్యాలరావు, ఏఐటీయుసి నాయకులు అప్పారావు, రమేష్, శ్రీను, ప్రసాద్,సిఐటియు మండల అధ్యక్షులు నత్త వెంకటేశ్వరరావు, సిఐటియు నాయకులు ఎస్.సూర్యకుమార్, తదితరులు పాల్గొన్నారు.

గణపవరంలో: ప్రధాని నరేంద్ర మోడీ రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేసి రైతుల మృతికి కారకులైన మంత్రిని పదవి నుండి తొలగించకపోతే రానున్న రోజుల్లో మోడీ తగిన మూల్యం చెల్లించక తప్పదని రైతు సంఘం మండల కార్యదర్శి గుత్తుల శ్రీనివాస్ అన్నారు.

సంయుక్త కిసాన్ మోర్చా అక్టోబర్ మూడు బ్లాక్ డే పిలుపులో భాగంగా గణపవరం మండలం పిప్పర గ్రామంలో నల్లజెండాలతో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా జరిగిన సభకు రైతు సంఘం మండల అధ్యక్షులు మెంటే సూర్యారావు అధ్యక్షత వహించారు. కౌలు రైతు సంఘం మండల కార్యదర్శి పెచ్చెటి నరసింహమూర్తి, సిఐటియు మండల అధ్యక్షులు యం. పెంటారావు, వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షులు యస్ సంజీవరావు, సిఐటియు మండల నాయ కులు పి.సుబ్రహ్మణ్యం , కెవిపియస్ మండల కార్యదర్శి చిన్నం చిన నాగేశ్వరరావు ,విప్పర్తి వెంకటేశ్వర్లు, బంతు వెంకటేశులు తదితరులు పాల్గొన్నారు.

తణుకులో: అఖిల భారత రైతు,కార్మిక సంఘాల సమన్వయ కమిటీ ఇచ్చిన దేశ వ్యాపిత పిలుపులో భాగంగా స్థానిక నరేంద్ర కూడలి వద్ద అఖిల పక్ష రైతు, కార్మిక, వ్యవసాయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో బ్లాక్ డే నిర్వహించారు. ఈ కార్యక్ర

మంలో సిపిఐ పట్టణ కార్యదర్శి బొద్దాని నాగరాజు, సిపిఎం పట్టణ కార్యదర్శి పివి ప్రతాప్, తెదేపా నాయకులు మారుతిరావు, కాంగ్రెస్ పార్టీ నాయకులు దిర్సిపోగు రామకృష్ణ తదితరులు మాట్లాడుతూ ఉత్తరప్రదేశ్ లోని లఖింపూర్ ఖేరీ గ్రామంలో శాంతి యుతంగా ర్యాలీ నిర్వహిస్తున్న రైతులుపైకి కారుతో దూసుకువెళ్ళి నలుగురు రైతులను కిరాతకంగా హత్య చేసిన కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి అజయ్ మిశ్రా కుమారుడు ఆశిష్ మిశ్రాపై చట్టపరమైన చర్యలు చేపట్టి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సిపిఐ నాయకులు పుట్టా అమ్మిరాజు, నూనె రాదాకృష్ణ, సిపిఎం నాయకులు బళ్ల వీరభద్రం, అజయకుమారి, తెదేపా నాయకులు మల్లిన రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ

విశాలాంధ్ర-ఏలూరు: జిల్లాలో రాష్ట్ర ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలకు అనుగుణంగా ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమం చేపట్టామని జిల్లా కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనాకు తెలియజేసారు. రాష్ట్రంలో ఓటర్ల జాబితా సవరణ కార్యక్రమంపై మంగళవారం రాష్ట్ర ఎన్నికల అధికారి కార్యాలయం నుండి రాష్ట్ర ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనా జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లాలో ఓటర్ల జాబితా సవరణపై తీసుకుంటున్న చర్యలు, కొత్త ఈ.వి.ఎం. ఆక్సిప్టెన్స్ టెస్ట్ ప్రొసీజర్ పనులను ముఖేష్ కుమార్ మీనాకు తెలియజేసారు. ఈ సందర్భంగా ముఖేష్ కుమార్ మీనా మాట్లాడుతూ ఓటర్ల సవరణలో భాగంగా ఫారం 6,7,8 క్రింద వచ్చిన దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని, డ్రాఫ్ట్ నోటిఫికేషన్ తయారీకి చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ మాట్లాడుతూ జిల్లాలో ఓటర్ల జాబితా స్వచ్ఛీకరణకు వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో ప్రతివారం సమీక్షిస్తున్నామని, వారి సూచనలతోపాటు సమస్యలు తెలుసుకుని వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఈ సమావేశంలో జిల్లా జాయింట్ కలెక్టర్ బి.లావణ్య వేణి, కలెక్టరేట్ ఏఓ రమాదేవి, సూపరింటెండెంట్ చల్లన్న దొర, ప్రభృతులు పాల్గొన్నారు.

సాంస్కృతిక కళాకారులు గుర్తింపు కార్డుల కోసం దరఖాస్తులు చేసుకోండి

విశాలాంధ్ర-ఏలూరు: సాంస్కృతిక కళాకారుల నూతన గుర్తింపు కార్డుల జారీ నిమిత్తం ఏలూరు జిల్లాలోని అర్హులైన కళాకారుల నుంచి గుర్తింపు కార్డుల కోసం దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ఏలూరు జిల్లా సమాచార, పౌర సంబంధాల అధికారి ఆర్‌విఎస్ రామచంద్రరావు మంగళవారం ఒక ప్రకటనలో తెలియ జేశారు. ఏలూరు జిల్లాలోని సాంస్కృతిక కళాకారులు గుర్తింపు కార్డులు జారీ నిమిత్తం ఈనెల 7 వ తేదీ లోపు తమ వివరాలను ఏలూరు జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ కార్యాలయానికి పంపాలని జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ అధికారి తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం కళాకారులకు నూతన గుర్తింపు కార్డు జారీ చేసేందుకు నిర్ణయించిందని రాష్ట్ర సమాచార శాఖ కమిషనర్ తెలియజేశారని, కళాకారులు తమ పేరు, తండ్రి పేరు,పుట్టిన తేదీ, బ్లడ్ గ్రూప్, కళారూపం, కళా రూపంలో ఎన్ని సంవత్సరాలు అనుభవం ఆధార్ నెంబర్, పూర్తి అడ్రస్ , సెల్ నెంబర్, రెండు పాస్ పోర్ట్ సైజ్ ఫొటోస్, ఈమెయిల్ అడ్రస్, ఏ4 సైజు కాగితం పై స్పష్టంగా నింపి, ఆధార్, కళారూపాల ప్రదర్శన జిరాక్స్ కాపీలు దరఖాస్తుతో కలిపి జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ ఏలూరు జిల్లా చిరునామాకు పంపాలని ఆయన తెలిపారు. వివరాల కోసం కార్యాలయపు పనివేళల్లో సంప్రదించవచ్చునని జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ (ఇన్చార్జి) అధికారి ఆర్. వి. ఎస్. రామచంద్రరావు తెలిపారు.

వాడ వాడల అభివృద్ధి, సంక్షేమం

విశాలాంధ్ర -భీమవరం టౌన్ : వాడ వాడల అభివృద్ధి, ఇంటింటికి సంక్షేమం లక్ష్యంగా పనిచేస్తున్నామని ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ అన్నారు. భీమవరం పట్టణం 29వ వార్డు ప్రకాష్ నగర్ ఎస్టీ కాలనీలో రూ.66 లక్షల 20 వేలతో నిర్మించే సిసి రోడ్డుకు మంగళవారం ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ ప్రతి ఇంటికి అర్హులైన వారికి సంక్షేమ పథకాలను అందిస్తున్నామన్నారు. ప్రజల సూచన మేరకు సలహాలు మేరకు పూర్తిస్థాయిలో భీమవరం నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయడానికి కృషి చేస్తున్నానన్నారు. రూ .40 కోట్ల నిధులతో భీమవరం నియోజకవర్గంలో శాశ్వత ప్రాతిపదికన త్రాగునీటి సమస్యను పరిష్కరిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ పేరిచర్ల విజయ నరసింహరాజు, జెడ్పీటీసీ కాండ్రేగుల నరసింహారావు, మున్సిపల్ కమిషనర్ ఎం.శ్యామల, ఏ ఎం సి మాజీ చైర్మన్ తిరుమాని ఏడుకొండలు, తదితరులు పాల్గొన్నారు.

ప్రజారోగ్య పరిరక్షణకు జగనన్న సురక్ష

విశాలాంధ్ర - కొయ్యలగూడెం : ప్రజారోగ్య పరిరక్షణ కోసం జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ప్రవేశపెట్టినట్టు బోడిగూడెం గ్రామపంచాయతీ సర్పంచ్ కడకట్ల గడ్డియ్య పేర్కొన్నారు. మండలంలోని బోడిగూడెం గ్రామంలో మంగళవారం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం తహసీల్దార్ పి.నాగమణి ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంపీపీ గంజిమల రామారావు, జెడ్పీటీసీ సభ్యురాలు దాసరి శ్రీలక్ష్మి, పిఎసిఎస్ అధ్యక్షులు మంతెన సోమరాజు హాజరయ్యారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన ప్రజా ప్రతినిధులు మాట్లాడుతూ ప్రజా శ్రేయస్సే తన శ్రేయస్సుగా భావించి, ప్రజల ఆరోగ్యాల కోసం రాష్ట్రంలో ఉన్న మారుమూల ప్రాంతాలలో కూడా ప్రజలకు మెరుగైన వైద్యం అందించడం కోసం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్టు తెలిపారు. ఈ అవకాశాన్ని ప్రజలంతా సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ మణిదివ్య, సచివాలయ కార్యదర్శి ప్రసాద్, పంచాయతీ కార్యదర్శి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

జగనన్న సురక్ష సద్వినియోగం చేసుకోవాలి

విశాలాంధ్ర-ఏలూరు: జగనన్న సురక్ష కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని నగర మేయర్ షేక్ నూర్జహాన్ పెదబాబు అన్నారు. జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో భాగంగా మంగళవారం స్థానిక తంగెళ్ళమూడి అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ వద్ద ఏర్పాటుచేసిన మెగా మెడికల్ క్యాంపుకు మేయర్ నూర్జహాన్ పెదబాబు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ 2వ పట్టణ ప్రాంతంలో గత 15 రోజులుగా 10 డివిజన్ల లోని ఆరు సచివాలయాల పరిధిలో 134 క్లస్టర్లలో అర్బన్ హెల్త్ సెంటర్ల డాక్టర్లు,గ్రామ వార్డు సచివాలయాల ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు 7743 ఇళ్లకు తిరిగి 21,482 మందికి ఆరోగ్య పరీక్షలు నిర్వహించారన్నారు. వివిధ రకాల కారణాలతో అనారోగ్యంగా ఉన్న 468 మందికి టోకెన్లు ఇచ్చి మంగళవారం జరుగుతున్న క్యాంపునకు తీసుకువచ్చినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ సంక్రాంతి వెంకటకృష్ణ,డిప్యూటీ కమిషనర్, ఎన్.రాధ,కార్పొరేటర్లు తదితరులు పాల్గొన్నారు.

కైకలూరులో : ఆరోగ్యమే మహాభాగ్యం అనే సిద్ధాంతానికి కట్టుబడి ప్రజలకు వైద్య సేవలు అందించటంలో విప్లవాత్మక మార్పులు తీసుకువచ్చి రాష్ట్ర ప్రజలు ఆరోగ్యంగా ఉంటేనే ఈ రాష్ట్రం సుభిక్షంగా ఉంటుందని గొప్ప ఆలోచన చేసి ప్రజల ముంగిట ఆరోగ్య కేంద్రాలను ఏర్పాటు చేసి సేవలు అందిస్తున్న ఘనత ముఖ్యమంత్రి జగన్‌కే దక్కుతుందని కైకలూరు శాసన సభ్యులు దూలం నాగేశ్వరరావు పేర్కొన్నారు. కైకలూరులోని కైకలూరు-1 గ్రామ సచివాలయ పరిధిలోని గ్రామ సచివాలయం వద్ద జరిగిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ఆరోగ్య సురక్ష కౌంటర్లను ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో ఆయన ఆరోగ్యశ్రీకి నాంది పలికిన డా. వైయస్ రాజశేఖర్ రెడ్డికి ఘన నివాళులర్పించారు. ముఖ్యమంత్రి జగన్ వైద్య విద్యలో విప్లవాత్మక మార్పులు తీసుకువచ్చిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ అడవి వెంకట కృష్ణ మోహన్, వైస్ ఎంపీపీ మహ్మద్ జహీర్, మండల పార్టీ అధ్యక్షులు భట్రాజు శివాజీ తదితరులు పాల్గొన్నారు.

కక్షపూరిత రాజకీయాలు చేస్తున్న పాలకులు

విశాలాంధ్ర - కొయ్యలగూడెం : రాష్ట్ర అభివృద్ధిని గాలికి వదిలి కేంద్ర,రాష్ట్ర, ప్రభుత్వాలు కక్షపూరితమైన రాజకీయాలు చేస్తున్నారని సిపిఐ మండల కార్యదర్శి జమ్మి శ్రీనివాసరావు పేర్కొన్నారు. మండలంలో ఎర్రంపేట గ్రామంలో దుగ్గిరాల నారాయణ రావు ఇంటి వద్ద గన్నమనేని కాశీ అధ్యక్షతన సీపీఐ శాఖ సమావేశం ఏర్పాటు చేశారు. ముఖ్య అతిథిగా హాజరైన, జమ్మి శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రజా సమస్యలను పట్టించుకోకుండా,నిరంకుశ వైఖరితో రాష్ట్ర అభివృద్ధిని మరిచారన్నారు. రాష్ట్రంలో రాజధాని ఎక్కడ అని అడిగితే చెప్పుకోలేని పరిస్థితిలో రాష్ట్ర ప్రజలు ఉన్నారని తెలిపారు. ఊరికి దూరంగా ఇచ్చిన జగనన్న ఇళ్ల నిర్మాణాలు ఇంకా పూర్తి కాలేదని అన్నారు. ఈ కార్యక్రమంలో శాఖ కార్యదర్శి చింతలపూడి దుర్గారావు, చంద్ర వీరస్వామి,గన్నమనేని అబ్బులు, పెదకాపు, తదితరులు పాల్గొన్నారు.

హౌసింగ్ పనుల పరిశీలన

విశాలాంధ్ర-ఉంగుటూరు: చేబ్రోలు గ్రామంలో నూతనంగా నిర్మించిన వైఎస్ఆర్ జగనన్న కాలనీలోని జరుగుతున్న నూతన హౌసింగ్ ప్రారంభ పనులను మంగళవారం శాసన సభ్యులు పుప్పాల వాసుబాబుతో కలిసి జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్ పరిశీలించారు.

CHANGE OF NAME

I **MEESALA VIJAYA** (NEW NAME),D/O, BUNGA DHARMARAO & (NEW NAME) **MEESALA MOHAN RAO** S/O ARJAYYA D.NO:3-32, GANDHINAGAR, ARULLA (VILLAGE) ,TADEPALLIGUDEM (MANDAL) W.G.DIST, A.P-534146 IS HEREBY INFORMED TO THE PUBLIC BY PAPER PUBLICATION THAT NOW CHANGED MY NAME VIPPARTHI VIJAYA (OLD NAME) **MEESALA VIJAYA** (NEW NAME) & VIPPARTHI MOHAN RAO (OLD NAME) **MEESALA MOHAN RAO** (NEW NAME) TODAY ONWARDS USE MY NAME FOR ALL FURTHER TRANSACTIONS

ఇంజనీరింగ్ విభాగం కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

విశాలాంధ్ర-జంగారెడ్డిగూడెం: మున్సిపాలిటీలలో ఇంజనీరింగ్ విభాగంలో పనిచేసే కార్మికుల న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని సిపిఐ ఏలూరు జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణ చైతన్య, ఏపి మున్సిపల్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) రాష్ట్ర ఉపాధ్యక్షులు భజంత్రీ శ్రీనివాస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.సోమవారం రాత్రి స్థానిక సీతారామస్వామి కళ్యాణ మండపంలో మున్సిపల్ ఇంజనీరింగ్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ)పట్టణ మహాసభ ఏపి మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు కె.విగ్నేష్ అధ్యక్షతన జరిగింది.ఈ కార్యక్రమానికి సిపిఐ ఏలూరు జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణ చైతన్య, ఏపి మున్సిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు భజంత్రీ శ్రీనివాస్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కృష్ణ చైతన్య, భజంత్రీ శ్రీనివాస్ లు మాట్లాడుతూ మున్సిపల్ కార్మికులను క్రమబద్ధీకరిస్తానన్న ముఖ్యమంత్రి ఇచ్చిన హామీ నెరవేర్చాలని డిమాండ్ చేశారు.మున్సిపాలిటి లలో పనిచేసే కార్మికులకు సమాన పనికి సమాన వేతనం రూ.26 వేలు ఇవ్వాలని, ఇంజనీరింగ్ విభాగంలో పనిచేసే కార్మికులకు 8 గంటల పని విధానాన్ని కల్పించాలని,వారికి ప్రభుత్వ సంక్షేమ పథకాలను అందజేయాలని,మౌలిక సదుపాయాలైన టార్చ్ లైట్, బూట్లు సదుపాయం కల్పించాలని, ఇంజనీరింగ్,పారిశుద్ధ్య కార్మికుల్లో టెక్నికల్ స్కిల్ (ఐటిఐ) కలిగిన వారిని స్కిల్ వర్కర్లుగా గుర్తించి వారికి అర్హత ప్రకారం జీతాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఇంజనీరింగ్ కార్మికుల సమస్యలను పరిష్కరించే దిశగా వారికి దిశా నిర్దేశం చేయడానికి ఈనెల 15వ తేదీన హిందూపురంలో జరిగే ఇంజనీరింగ్ వర్కర్స్ రాష్ట్ర సదస్సుకు తప్పనిసరిగా హాజరు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి జెవి రమణ రాజు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు గోలిమే బాలయేసు,సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు అయితా సురేష్, ఏపి మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా జాయింట్ సెక్రెటరీ బొక్కా శ్రీనివాసరావు,జంగారెడ్డిగూడెం అధ్యక్షులు కొత్తూరి నాగేశ్వరరావు పారిశుధ్య,ఇంజనీరింగ్ కార్మికులు పాల్గొన్నారు.

గ్రూప్-4 అభ్యర్థులకు నియామక పత్రాలు అందజేత

విశాలాంధ్ర-ఏలూరు: విధి నిర్వహణలో అంకితభావంతో పనిచేస్తూ ప్రజలు, ఉన్నతాధికారుల మెప్పుపొందాలని గ్రూప్-4 లో ఉద్యోగాలు పొందిన అభ్యర్థులకు జిల్లా కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్ హితవు పలికారు. ఏపీపీఎస్సీ 2021లో జారీ చేసిన నోటిఫికేషన్ ద్వారా ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లాలో రెవెన్యూ శాఖలో గ్రూప్-4 జూనియర్ అసిస్టెంట్ కమ్ కంప్యూటర్ అసిస్టెంట్ ఉద్యోగాలకు ఎంపికైన 48 మందిలో 45 మందికి మంగళవారం కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్ నియామక ఉత్తర్వులు అందించారు. ఎంపికైన వారిలో 19 మంది ఏలూరు జిల్లాకు, 20 మంది పశ్చిమ గోదావరి జిల్లాకు, మరో 9 మంది తూర్పుగోదావరి జిల్లాకు కేటాయించచారు. ఈ సందర్భంగా కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ మాట్లాడుతూ ప్రజలు ఆశించినంత స్థాయిలో ప్రభుత్వ సేవలను మెరుగ్గా అందించేలా ఉద్యోగులు బాధ్యతగా విధులు నిర్వర్తించాలన్నారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ ఏవో రమాదేవి, కలెక్టరేట్ సిబ్బంది, నూతనంగా ఉద్యోగాలు పొందిన అభ్యర్థులు పాల్గొన్నారు.

జగనన్న ఆరోగ్య సురక్ష ప్రారంభం

విశాలాంధ్ర।పాలకొల్లు: పాలకొల్లు మండలం ఆగర్తిపాలెం గ్రామంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని మంగళవారం ఎంపీపీ చిట్టూరి కనకలక్ష్మి ఏడుకొండలు ప్రారంభించారు. ప్రజలకు ఆరోగ్య సేవలు అందించే విధానంపై పలు సూచనలు సలహాలు అందించారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ మైఖేల్ రాజు, వైస్ ఎంపీపీ పడవల సునీల్, ఎంఆరోఓ పెద్దిరాజు, ఎంపీడీఓ సంగాని వెంకటేశ్వరావు, ఆరోగ్య విస్తరణ అధికారి హరిబాబు, డాక్టర్ లీన సుప్రియ పాల్గొన్నారు.

రాష్ట్ర కార్యవర్గ ప్రత్యేక ఆహ్వానితులుగా నియామకం పట్ల హర్షం

విశాలాంధ్ర - గణపవరం: భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ ప్రత్యేక ఆహ్వానితులుగా గణపవరం మండలం జల్లి కాకినాడ గ్రామానికి చెందిన ఇందుకూరి అశోక చక్రవర్తి వర్మ నియామకం పట్ల జిల్లా బిజెపి ఉపాధ్యక్షులు నంద్యాల రామలింగరాజు, మాజీ బిజెపి నియోజకవర్గ కన్వీనర్ ఇంటి ఉదయభాస్కరరావు, గణపవరం మండలం బిజెపి అధ్యక్షులు కొయ్యల వెంకట సుబ్బారావు, కె వెంకట సూర్యనారాయణ, బళ్ల శ్రీనివాస్ తదితరులు మంగళవారం హర్షం వ్యక్తం చేశారు. గత 25 సంవత్సరాలుగా పార్టీకి అనేక సేవలందించిన అశోక చక్రవర్తి వర్మను పార్టీ గుర్తించి పార్టీని అభివృద్ధి చేయడానికి ఈ నియామకం జరిగిందని నాయకులు పేర్కొన్నారు.

వారాహి యాత్రను విజయవంతం చేయాలి

విశాలాంధ్ర -కైకలూరు : కైకలూరు మండలం ఆటపాకలో నియోజకవర్గ తెలుగుదేశంపార్టీ కార్యాలయంలో ఈ నెల 5వ తేదీన కైకలూరు నియోజక వర్గం ముదినేపల్లిలో జరిగే జనసేన అధినేత పవన్ కళ్యాణ్ వారాహి యాత్ర విజయవంతం చేయాలని మాజీ మంత్రి, ఏలూరు పార్లమెంటు మాజీ సభ్యులు మాగంటి వెంకటేశ్వర రావు(బాబు) అన్నారు. ఈ సందర్భంగా మాగంటి బాబు మాట్లాడుతూ జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ నిర్వహిస్తున్న వారాహి యాత్రను విజయ వంతం చేయాలని పిలుపు నిచ్చారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ కమ్మిలి విఠల్ రావు,నియోజకవర్గ పరిశీలకులు మెంటే పద్మనాభం,మండల టిడిపి అధ్యక్షులు,మాజీ జడ్పీటీసీలు, మాజీ ఎం.పి.పి.లు, మాజీ యమ్.పి.టి.సి లు,రాష్ట్ర,జిల్లా టిడిపి సభ్యులు,క్లస్టర్ లు, యూనిట్ ఇన్‌చార్జిలు, బూత్ ఇన్‌చార్జిలు, సర్పంచ్ లు,మాజీ సర్పంచ్‌లు,గ్రామ టిడిపి అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

మాజీ ఎమ్మెల్సీ అంగర పరామర్శ

విశాలాంధ్ర-పాలకొల్లు: పాలకొల్లు పట్టణానికి చెందిన ఎలక్ట్రానిక్ మీడియా విలేఖరి మద్దా లాజరస్ ఇటీవల గుండెపోటుకు గురై ఆసుపత్రిలో చేరిన విషయం తెలిసిందే. మంగళవారం మాజీ ఎమ్మెల్సీ అంగర రామ్మోహన్ లాజరస్ ఇంటికి వెళ్లి పరామర్శించారు. ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. పలువురు టిడిపి నాయకులు పాల్గొన్నారు.

జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరం

విశాలాంధ్ర-జీలుగుమిల్లి: మండలంలోని పి.రాజవరం గ్రామంలో మంగళవారం జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా స్పెషల్ ఆఫీసర్ పివి శ్రీనివాస్ నాయుడు మాట్లాడుతూ ముఖ్య మంత్రి జగన్ మోహన్ రెడ్డి జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ఎంతో ప్రతిష్టాత్మకంగాప్రవేశపెట్టారని అన్నారు. మెరుగైన వైద్యం కోసం ఉన్నత ఆసుపత్రుల నుంచి వైద్యం అందించబడుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కొరస పోచమ్మ. జెడ్పీటీసీ మల్లం వసంతరావు. వైసీపీ మండల కన్వీనర్ సంద ప్రసాద్, వైస్ ఎంపీపీ సోమ గాని శ్రీనివాసరావు పాల్గొన్నారు.

రాజకీయకక్షతోనే అరెస్టులు

విశాలాంధ్ర - కొయ్యలగూడెం : చంద్రబాబుపై కేవలం రాజకీయ కక్షతోనే అక్రమంగా అరెస్టు చేయించారని చింతలపూడి నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే ఘంటా మురళీకృష్ణ పేర్కొన్నారు. నియోజకవర్గ ఇన్‌చార్జి బోరగం శ్రీనివాసరావు ఆధ్వర్యంలో కొయ్యలగూడెం పట్టణంలో నిర్వహిస్తున్న సామూహిక నిరాహార దీక్ష 21వ రోజుకు చేరుకున్నాయి. మాజీ శాసనసభ్యులు ఘంటా మురళి పట్టణంలో నిర్వహిస్తున్న నిరాహార దీక్షకు మంగళవారం సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలవరం నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు మొడియం శ్రీనివాసరావు, పట్టణ అధ్యక్షుడు జేష్ఠ రామకృష్ణారావు, జిల్లా గ్రంథాలయాల మాజీ చైర్మన్ జుజ్జవరపు శ్రీరామ్మూర్తి తదితరలు పాల్గొన్నారు.

రక్తహీనత బారిన పడకుండా జాగ్రత్తగా ఉండాలి

విశాలాంధ్ర - కొయ్యలగూడెం : యుక్త వయస్సు బాలికలు రక్తహీనత బారిన పడకుండా జాగ్రత్తగా ఉండాలని ఏలూరు జిల్లా సచివాలయాల శాఖ సామాజిక ప్రవర్తన మార్పు సమాచార విభాగం జిల్లా సమన్వయ కర్త టి.యస్.స్నేహన్ హితవు పలికారు. కిశోర బాలికలు బాల్య వివాహమనే మహమ్మారి జోలికి వెళ్ళవద్దని తెలిపారు. మంగళవారం కొయ్యల గూడెం మండలంలోని పొంగుటూరు ,కన్నయ గూడెం గ్రామాల్లో పర్యటించారు. తొలుత పొంగుటూరు జిల్లా పరిషత్ హైస్కూలులో బాలికలకు " రక్త హీన నిర్మూలన- బాల్య వివాహాల నిరోధం" అనే అంశంపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్నేహన్ మాట్లాడుతూ 18 ఏళ్ల లోపు బాలికలకు , 21 ఏళ్ల బాలురకు వివాహం చేయరాదని చట్టంలోని సెక్షన్ 2 స్పష్టం చేస్తుందన్నారు. గుట్టు చప్పుడు కాకుండా బాలికలకు వివాహం చేస్తే అది చెల్లదని చెప్పారు. అనంతరం కన్నాయగూడెం గ్రామంలో ప్రాథమిక పాఠశాల , అంగన్వాడీ కేంద్రం పరిశీలించి తగు సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ హైస్కూలు ప్రధానోపాధ్యాయులు ఎన్. రామరాజు, పొంగుటూరు ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు సత్యనారాయణ, కన్నాయగూడెం స్కూలు ప్రధానోపాధ్యాయురాలు బుల్లమ్మ,ఏ. ఎన్. ఏం. మధులత, మహిళా పోలీసు దుర్గ, పాఠశాల ఉపాధ్యాయులు అలెగ్జాండర్ , దేవిడ్ రాజు తదితరులు పాల్గొన్నారు.

అత్యాచారం చేసిన వారిని కఠినంగా శిక్షించాలి

విశాలాంధ్ర - ఉంగుటూరు: అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఏలూరు జిల్లా ఉంగుటూరు శాఖ వారి ఆధ్వర్యంలో మంగళవారం గత నెలలో హత్యకు గురైన భాగ్య శ్రీ, రత్న ప్రభకి తగిన న్యాయం జరగాలని, నిందితులను చట్ట రీత్యా శిక్షించాలని కోరుతూ ఉంగుటూరు మండలం నారాయణపురం లో విద్యార్థులతో శాంతి ర్యాలీ నిర్వహించారు. నారాయణపురం మహాత్మా గాంధీ కళాశాల, హై స్కూల్ విద్యార్థులతో ర్యాలీ జరిగింది. ఈ సందర్భంగా అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ జిల్లా కమిటీ మెంబర్ సాయిరామ్ రెడ్డి మాట్లాడుతూ ఆడపిల్లల మీద జరిగే అత్యాచారాలను అపే విధంగా ప్రభుత్వం తగిన చర్యలను తీసుకోవాలన్నారు.అలాగే ఏ విద్యార్థి ఎటువంటి ఆపదలో ఉన్న అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ అండగా ఉంటామన్నారు. కార్యక్రమంలో భాగంగా ఎబివిపి భాగ్ కన్వీనర్ కోడూరి జితేంద్ర, టౌన్ సెక్రెటరీ సందీప్ , విద్యార్థులు పాల్గొన్నారు.

సంఘాల బలోపేతానికి కృషి చేయాలి

విశాలాంధ్ర-ముదినేపల్లి : పొదుపు సంఘాల బలోపేతానికి కృషి చేయాలని డిఆర్డిఏ డిపిఎం అనిత పేర్కొన్నారు. ముదినేపల్లి మహిళా సమైక్య కార్యాలయంలో నియోజకవర్గస్థాయి ఏపీఎం , సీసీలతో సంఘాల పురోగతిని ఆమె సమీక్షించారు. ఈ సందర్భంగా అనిత మాట్లాడుతూ డ్వాక్రా సంఘాలకు ప్రభుత్వం ఇస్తున్న రాయితీలు , పథకాలు , రుణాలు , రికవరీ , సంఘాల పొదుపు , నిర్వహణ , పర్యవేక్షణ పై సమీక్షించి ఎక్కడ సమస్యలు ఉన్నాయి పొదుపు సంఘాల పనితీరు ప్రభుత్వ పథకాలు సరైన రీతిలో అందుకుంటున్నారా, అనర్హులు ఎవరైనా ఉన్నారా తదితర అంశాలు అడిగి తెలుసుకున్నారు. వాటిని పరిష్కరించేందుకు అందరూ సన్నద్ధమవ్వాలన్నారు. ఈ సమావేశంలో శ్రీనిధి ఏజిఎం శశి కుమార్, ఏసీ డి భూషణం, ఉన్నతి డిపిఎం బాపూజీ , చేయూత డిపిఎం రామోజీ, జెఆర్పి గణపతి, ఏపిఎం లు సత్యనారాయణ , రాజేశ్వరి , రవికుమార్ , సీసీలు కల్పన , నాగలక్ష్మి , పణి తదితరులు పాల్గొన్నారు.

జగన్ పాలనలో ప్రజాస్వామ్యం ఖూనీ

విశాలాంధ్ర -భీమవరం: జగన్ పాలనలో ప్రజాస్వామ్యం ఖూనీ అయ్యిందని చంద్రబాబు అక్రమ అరెస్టు దారుణమని టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు, మాజీ మంత్రి పితాని సత్యనారాయణ విమర్శించారు. చంద్రబాబు అక్రమ అరెస్టును నిరసిస్తూ భీమవరంలో టిడిపి ఆధ్వర్యంలో జరుగుతున్న రిలే నిరాహారదీక్షా శిబిరాన్ని ఆయన మంగళవారం సందర్శించి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా పితాని మాట్లాడుతూ జగన్ ముఖ్యమంత్రిగా అరాచక పాలనతో మొదలై తీవ్ర స్థాయికి వచ్చి టిడిపి అధినేత మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబును అరెస్టు చేయడంతో ప్రజాస్వామ్యం ఖూనీ అయ్యిందన్నారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు, టిడిపి రాష్ట్ర కోశాధికారి మెంటే పార్థసారధి, ఆచంట జడ్పీటిసి ఉప్పలపాటి సురేష్ బాబు తదితరులు పాల్గొన్నారు.

నాగేశ్వరరావుకు డాక్టరేట్ పట్ల హర్షం

విశాలాంధ్ర-టి నరసాపురం: కవి, కళాకారుడు, అభ్యుదయ రచయిత, సినీ, నాటక దర్శకుడు వేల్పుల నాగేశ్వరరావుకు గుంటూరుకు చెందిన సాహిత్య, సాంస్కృతిక సామాజిక సేవా సంస్థ "పద్మశ్రీ గుర్రం జాషువా స్మారక కళా పరిషత్" గౌరవ డాక్టరేట్ ప్రదానం చేయడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు. కళా పరిషత్ అంతర్జాతీయ అధ్యక్షులు పెద్దేటి యోహాను ఆధ్వర్యంలో నాగేశ్వరరావుకు డాక్టరేట్ ప్రదానం చేశారు. ప్రస్తుతం ఎ.ఆర్.కె. ఆర్. హైస్కూల్లో తెలుగు అధ్యాపకుడిగా పనిచేస్తున్న వేల్పుల నాగేశ్వరరావు విద్యార్థి దశ నుండే కళారంగంపై మక్కువతో ఎన్నో నాటకాలు, నాటికలు, బుర్రకథలు రచించి ప్రదర్శించి తెలుగు రాష్ట్రాల్లో గుర్తింపు పొందారు. టి నరసాపురం మండలం, ఏపిగుంటలో పుట్టి పెరిగి, భీమవరంలో స్థిర పడిన వేల్పుల నాగేశ్వరరావు కు టి నరసాపురం మండల వైకాపా కన్వీనర్ ఎస్ వి పి కె హెచ్ రామ భద్ర రాజు (శ్రీను రాజు), ఏపిగుంట గ్రామ పంచాయతీ సర్పంచ్ ఎస్ వి పి కె హెచ్ శ్రీదేవి యర్రం రాజు (పెదబాబులు), నారపాం దుర్గారావు, టి నరసాపురం ప్రజలు, ఏపిగుంట ప్రజలు తదితరులు శుభాకాంక్షలు తెలిపారు.

మర్లపాలెంలో మహిళల నిరసన

విశాలాంధ్ర - చాట్రాయి : మర్లపాలెంలో వందలాదిమంది మహిళలు నిరసన తెలిపి చంద్రబాబు సతీమణి భువనేశ్వరికి భరోసా ఇచ్చారు. లాంగ్ మార్చ్‌ను తలపించేలా సుమారు మూడు గంటల పాటు మూడు కిలోమీటర్ల దూరం... కొవ్వొత్తుల ప్రదర్శన నిర్వహించారు... ఆ ఊర్లో మొత్తం ఓటర్లు 2400 మాత్రమే. ముఠాలులేవు... ముఠానాయకులులేరు.. పత్రికల్లో ఫోటోలకు ఫోజులు ఇచ్చే వాళ్ళు లేరు.... సమిష్టి నిర్ణయం తీసుకున్నారు... వ్యక్తిగత బాధ్యతగా అంకిత భావంతో అందరూ కలిసికట్టుగా పనిచేసి మర్చిపోలేని విధంగా మర్లపాలెంలో నిరసన తెలిపారు.

చనుబండలో 265 మందికి వైద్య పరీక్షలు

విశాలాంధ్ర-చాట్రాయి: చనుబండలో 265మందికి జగనన్న ఆరోగ్య సురక్షలో వైద్య పరీక్షలు నిర్వహించినట్లు చాట్రాయి మండల వైద్య ఆరోగ్యశాఖ అధికారిని డాక్టర్ విజయలక్ష్మి తెలిపారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన ఆరోగ్య సురక్ష వైద్య శిబిరం చనుబండ ఒకటో సచివాలయం పరిధిలో నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్య పరీక్షలు నిర్వహించిన దానిపై డాక్టర్ విజయలక్ష్మి మాట్లాడుతూ గ్రామంలో 1031 కుటుంబాలలో సర్వే నిర్వహించగా 265 మందిని గుర్తించి నిర్వహించి సలహాలు అందించినట్లు తెలిపారు. డాక్టర్ వైష్ణవి డాక్టర్ కిరణ్మయిలు ప్రత్యేక విభాగాల నుంచి రావడం జరిగిందన్నారు. కార్యక్రమాన్ని ఎంపి కోఆపరేటివ్ యూనియన్ చైర్మన్ దేశిరెడ్డి రాఘవరెడ్డి చేతులు మీదుగా ప్రారంభించారు. చాట్రాయి తాసిల్దార్ కే విశ్వనాథరావు ఇన్చార్జ్ ఎంపీడీవో మురళీమోహన్ చనుబండ సర్పంచ్ ఎంఇఓ వి ఎస్ వి బ్రహ్మచారి, వైద్య ఆరోగ్యశాఖ ఆరోగ్య శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

భీమడోలులో జగనన్న ఆరోగ్య సురక్ష

విశాలాంధ్ర-భీమడోలు: పేదలకు కార్పొరేట్ స్థాయి వైద్యం అందించాలని ముఖ్యమంత్రి జగన్ లక్ష్యమని ఉంగుటూరు ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు అన్నారు. మంగళవారం భీమడోలు సచివాలయం వద్ద ఏర్పాటుచేసిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం జరిగింది. కార్యక్రమంలో ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు పాల్గొన్నారు. ఈసందర్భంగా సురక్ష వైద్యశిబిరంలో అందుతున్న వైద్య సేవలను ఎమ్మెల్యే వాసుబాబు పరిశీలించారు. వైద్య అధికారులకు అయన పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో ఏలూరు ఆర్డీవో ఖాజావలి, భీమడోలు ఎంపిపి కనుమాల రామయ్య, జెడ్పీటీసీ తుమ్మగుంట భవానీ, సర్పంచ్‌లు సునీత, షేక్ రహేమా బేగం, తహశీల్దార్ ఇందిరాగాంధీ, ఎంపిడిఓ పద్మావతిదేవి తదితరులు పాల్గొన్నారు.

యువగళం పాదయాత్ర

విశాలాంధ్ర - తాళ్లపూడి : తాళ్ళపూడి మండల టీడీపీ యువగళం ఆధ్వర్యంలో చేపట్టిన ఆరు కిలోమీటర్ల పాదయాత్ర, అడుగడుగునా పోలీస్ అడ్డంకులతో ఎట్టకేలకు పూజా కార్యక్రమాలతో పూర్తి చేశారు. తాళ్ళపూడి మండలం పోచవరం నుండి పోలవరం మండలం గూటాల వరకు పాదయాత్ర చేసి గోదావరి తీరంలోని ఆంజనేయ స్వామి ఆలయంలో 108 కొబ్బరికాయలు కొట్టి తమ నాయకుడు చంద్రబాబు నాయుడు కడిగిన ముత్యం లా బయటకు రావాలన్న ఏకైక డిమాండ్ తో పాదయాత్ర చేపట్టామని కాకర్ల సత్యేంద్ర అన్నారు. ఈ మేరకు పోచవరం నుండి ప్రారంభమైన పాదయాత్రలో పాల్గొన్న అన్నదేవరపేట కాకర్ల సత్యేంద్ర, టిడిపి నాయకులను పోలీసులు అదుపులోకి తీసుకుని స్టేషన్ కు తరలించారు.

టీడీపీ నుంచి వైసీపీలోకి భారీ చేరికలు

విశాలాంధ్ర - రావులపాలెం : ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అమలుచేస్తున్న సంక్షేమ పథకాలు, బిసిలు అంటే బ్యాక్ వార్డ్ క్లాస్ కాదు బ్యాక్ బోన్ క్లాస్ అని చెప్పడమే కాకుండా చెప్పిన మాటలను నిజం చేస్తూ జగన్మోహన్ రెడ్డి అందిస్తున్న పరిపాలనకు, స్థానిక ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డి ఎస్సి, బీసీ సామాజిక వర్గాలకు ఇస్తున్న ప్రాధాన్యతకు ఆకర్షితులై రావులపాలెం మండలం రావులపాడు గ్రామ శివారు మల్లయ్యదొడ్డికి చెందిన కుడుపూడి బాల వెంకటరమణ, చెల్లుబోయిన చంద్రశేఖర్, కుడుపూడి మహేష్ తదితర 50 మంది జడ్పీటీసీ కుడుపూడి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ప్రభుత్వ విప్, శాసనసభ్యులు చిర్ల జగ్గిరెడ్డి సమక్షంలో వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో వెదిరేశ్వరం గ్రామ సర్పంచ్ బొక్కా కారుణాకరం, ఆలమూరు మార్కెట్ కమిటీ చైర్మన్ యణమదల నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ఆదిత్య కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్‌లో త్రీడి మోడలింగ్ పై శిక్షణ

విశాలాంధ్ర - గండేపల్లి : గండేపల్లి మండలం, సూరంపాలెం ఆదిత్య కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ కళాశాల సివిల్ ఇంజనీరింగ్ విభాగంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ సారధ్యంలో "రెవిట్ ఆర్కిటెక్చర్ సాఫ్ట్వేర్ ద్వారా త్రీడి మోడలింగ్" ఎలా చేస్తారు అనే అంశం పై ఆరు రోజుల విద్యార్థుల అభివృద్ధి శిక్షణ కార్యక్రమం ఘనంగా ముగిసింది అని ప్రిన్సిపాల్ డాక్టర్ ఆదిరెడ్డి రమేష్ తెలియజేసారు. ఈ కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్‌లో విశేష సేవలు అందిస్తున్న బిడి నాయుడు ప్రస్తుత సమాజంలో రెవిట్ ఆర్కిటెక్చర్ సాఫ్ట్వేర్, త్రీడి మోడలింగ్ ఎంత ముఖ్యమో తెలియజేస్తూ ఈ రంగంలో ఎన్నో ఉద్యోగ అవకాశాలు ఉన్నాయని వివరించారు. ఈ కార్యక్రమంలో సివిల్ ఇంజనీరింగ్ విభాగంలో తృతీయ మరియు నాల్గవ సంవత్సరం చదువుతున్న విద్యార్థులు పాల్గొన్నారు. విద్యార్థులు ఎన్నో సందేహాలను అడిగి నివృత్తి చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో డీన్ అకడమిక్ డాక్టర్ పుల్లెల రవి కుమార్, విభాగాధిపతి డాక్టర్ వి.స్వామినాథ్, కో ఆర్డినేటర్స్ ఎస్. నాగేంద్ర, డి. నోయెల్, ఇతర అధ్యాపకులు పాల్గొన్నారు.

జగనన్న ఆరోగ్యం పేదలకు వరం

విశాలాంధ్ర - రాజానగరం : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన జగనన్న ఆరోగ్య పథకం పేదలకు వరంగా మారుతుందని ఎంపీపీ మండారపు సీతారత్నం వీర్రాజు, జెడ్పీటీసీ సభ్యులు వాసంశెట్టి పెద్ద వెంకన్న, పార్టీ మండల కన్వీనర్ దూలం పెద్ద అన్నారు. ఎంపిడివో బి.రామారావు ఆధ్వర్యంలో మండల కేంద్రమైన రాజానగరంలో మంగళవారం జరిగిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన వారు మాట్లాడుతూ జగనన్న ఆరోగ్య సురక్షలో భాగంగా మండలంలోని అన్ని గ్రామాల్లో ప్రజల ఆరోగ్యం కోసం వివిధ కార్యక్రమాలు చేపట్టినట్లు చెప్పారు. అనంతరం బోదకాలు సమస్యలతో బాధపడుతున్న పలువురికి మందులు, జగనన్న కిట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఈవోపిఆర్డి శ్రీనివాస్, డిఎల్డివో వీణ దేవి, పీ.హెచ్.సి ప్రధాన వైద్యులు డాక్టర్ రవి, డిటి సునీత,సెక్రటరీ మేక ప్రసాద్ బాబు, గ్రామ సర్పంచ్ కుందేటి ప్రసాద్,ఉప సర్పంచ్ కొల్లి వీర్రాజు,నాయకులు ఆకుల శ్రీను,సంగీత ప్రసాద్ ,పిడుగు శ్రీను,కార్యకర్తలు,సచివాలయం సిబ్బంది, వాలంటీర్లు,తదితరులు పాల్గొన్నారు.

రావూరుపాడులో జగనన్న సురక్ష

విశాలాంధ్ర - తాళ్లపూడి : ప్రజా సంక్షేమంతోపాటు ఆంధ్ర ప్రదేశ్‌ను ఆరోగ్య ఆంధ్ర ప్రదేశ్‌గా చేయాలన్న ముఖ్యమంత్రి జగనన్న ఆలోచన మేరకే జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ప్రభుత్వం అమలు చేస్తోందని రాష్ట్ర హెూం శాఖా మంత్రి డాక్టర్ తానేటి వనిత అన్నారు. తాళ్ళపూడి మండలం రావురూపాడు గ్రామంలో మంగళ వారం జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ప్రారంభించారు. పేద లందరికి ఖరీదైన వైద్యం అందచేస్తున్నామన్నారు. గ్రామాలకే దాక్టర్లు వచ్చి ఆరోగ్య పరిస్థితులు తెల్సుకుని ఉచితంగా మందులు అందించే ప్రక్రియ ప్రజలందరికీ ఆనందాన్నిస్తోందన్నారు ముందుగా ఈ కార్యక్రమానికి విచ్చేసిన మంత్రి వనితను మలకపల్లి డాక్టర్ మైఖేల్, ప్రత్యేక అధికారి సత్యనారాయణ, ఎంపీడీఓ రమణ, కార్యదర్శి సువర్చల బొకేలతో స్వాగతం పలికారు. ఎంపీపీ జొన్నకుటి పోసిరాజు, మండల వైకాపా నాయకులు కాకర్ల వెంకటేశ్వర రావు, జెడ్పి వైస్ చైర్మన్ పోసిన శ్రీలేఖ స్థానిక నాయకులు కొలిశెట్టి నాగేశ్వరరావు, నరాలశెట్టి బొందియ్య తదితరులు పాల్గొన్నారు.

గ్రామ అభివృద్ధిలో పారిశుధ్య కార్మికుల పాత్ర కీలకం

విశాలాంధ్ర - రాజోలు : గ్రామాల పరిశుభ్రతతో పాటు అభివృద్ధిలో పారిశుధ్య కార్మికుల పాత్ర కీలకమని శివకోటి గ్రామ సర్పంచ్ నక్కా రామారావు అన్నారు. మంగళవారం రాజోలు మండలంలోని శివకోటి

గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద మంగళవారం జరిగిన గ్రామసభలో పంచాయతీ పరిధిలో పనిచేస్తున్న పారిశుధ్య కార్మికులను ఆయన ఆధ్వర్యంలో పాలకవర్గ సభ్యులు ఘనంగా సత్కరించి, అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి కోటయ్య, రాజోలు పిఎసిఎస్ చైర్మన్ కూనపరెడ్డి రాంబాబు, ఎంపీటీసి ఉండ్రు సూర్యారావు, స్థానిక నాయకులు పితాని నాగరాజు, స్వామి తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయుడి కీచక లీలలు

విశాలాంధ్ర-పెరవలి : పెరవలి మండలం కానూరు హైస్కూల్ లో ఈ సంవత్సరం అప్ గ్రేడ్ చేయటం వల్ల జూనియర్ కాలేజీగా ఇంటర్మీడియట్ తరగతులు కూడా నిర్వహిస్తున్నారు.ఈపాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయుడు 9,10 ఇంటర్మీడియట్ చదువుతున్న విద్యార్థినిల పట్ల అసభ్యంగా ప్రవర్తిస్తున్నారని బాధిత బాలికలు తమ తల్లిదండ్రులకు మొరపెట్టుకోగా అక్టోబర్ 3వ తేదీ మంగళవారం కానూరు హై స్కూల్ వద్దకు బాధిత విద్యార్థినుల తల్లిదండ్రులతో పాటు విద్యా కమిటీ సభ్యులు బీఎస్పీ నాయకులు పెద్ద సంఖ్యలో చేరి ఆందోళన చేపట్టారు. కొంతసమయం ఉద్రిక్త వాతావరణం నెలకొంది. పెరవలి ఎస్ఐ ఎం. సూర్య భగవాన్ తమ సిబ్బందితో సంఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని అదుపులోకి తీసుకువచ్చారు. అనంతరం విద్యార్థినుల తల్లిదండ్రులతో ప్రధానోపాధ్యాయురాలు, ఇతర సిబ్బంది, టీచర్లు బీఎస్పీ నాయకులతో చర్చలు జరిపి నిజనిర్ధారణ కమిటీని ఏర్పాటు చేశారు. ఈనిజనిర్ధారణ కమిటీ వారు బాధిత విద్యార్థినులతో మాట్లాడగా పాఠశాలలో పని చేస్తున్న టీచర్ విద్యార్థినిలతో అసభ్యకరంగా మాట్లాడుతూ ప్రవర్తిస్తూ శరీర భాగాలు తాకుతూ బూతులు మాట్లాడుతూ శారీరకంగా మానసికంగా హింసిస్తున్నారని నిజ నిర్ధారణ కమిటీ వారికి తెలియజేశారు. దీనిపై మండల విద్యాశాఖ అధికారి స్వరూప్‌ను వివరణ కోరగా ఈ నిజనిర్ధారణ కమిటీ వారి నివేదికను బట్టి పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఎంఈఓలు స్వరూప్ సృజన్లు కూడా ఒక నివేదిక తయారు చేసి జిల్లా విద్యాశాఖ అధికారి కి అందచేస్తున్నామన్నారు.

నిబంధనలు తప్పనిసరిగా పాటించాలి

విశాలాంధ్ర - జగ్గంపేట : ఆటో డ్రైవర్లు తప్పనిసరిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని జగ్గంపేట ఎస్సై నాగార్జున రాజు సూచించారు. పెద్దాపురం రోడ్డు ఆటో యూని యన్ సభ్యులు జగ్గంపేట మండలం సీతానగరం వద్ద మంగళవారం నెలవారీ సమావేశాన్ని నిర్వహిం చారు. ఈ సమావేశంలో ఎస్సైను ఆటో యూనియన్ సభ్యులు ఘనంగా సన్మానించారు. తొలుత ఎస్సై మాట్లాడుతూ ఆటోల్లో పరిమితికి మించి ప్యాసింజర్లను వాహనాలలో ఎక్కించరాదన్నారు. వాహనానికి పూర్తిస్థాయిలో రికార్డు, డ్రైవర్‌కు డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలన్నారు. ఆటోలలో నిషేధిత మత్తు పదార్థాలైన గంజాయి, నాటుసారా, అక్రమ మద్యం తరలించరాదన్నారు. తదుపరి ఆటో యూనియన్ అధ్యక్షులు చీకట్ల నాగరాజు మాట్లాడుతూ నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఎస్సైను సన్మానించి తమ యూనియన్ సమస్యలు విన్నవించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో కార్యవర్గ సభ్యులు బట్టమాన సూరిబాబు, పోకల వెంకట్రావు, తదితరులు పాల్గొన్నారు.

గడప గడపకు మన ప్రభుత్వం

విశాలాంధ్ర - ముమ్మిడివరం : ముమ్మిడివరం నగర పంచాయతీ పరిధిలోని రాజుపాలెం సచివాలయంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా తిరుమల తిరుపతి దేవస్థానం పాలకమండలి సభ్యులు డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముమ్మిడివరం శాసనసభ్యులు పొన్నాడ వెంకట సతీష్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన గడపగడపకు వెళ్లి జగనన్న ప్రభుత్వం ద్వారా అందుతున్న సంక్షేమ పథకాలు, చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. ప్రజలకు ఎటువంటి సమస్యలు ఉన్నా సంబంధించిన అధికారులు స్పందించి పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పి.చిట్టిరాజు మున్సిపల్ చైర్మన్ కమిడి ప్రవీణ్ కుమార్, కాశి బాలమునికుమారి, కౌన్సిలర్లు వాసంశెట్టి ఫణి, దొమ్మేటి అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబు అరెస్టు అప్రజాస్వామికం

విశాలాంధ్ర-కిర్లంపూడి : మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అరెస్టు అప్రస్వామికమని కిర్లంపూడి మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు చదరం చంటిబాబు అన్నారు. కిర్లంపూడి మండలం సింహాద్రిపురం గ్రామంలో మంగళవారం క్లస్టర్ ఇన్‌చార్జిలు కంచుమర్తి రాఘవ, అడపా తాతాజీ, దాపర్తి సీతారామయ్య తదితరుల ఆధ్వర్యంలో మహిళా శక్తి ప్రచార రథయాత్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. తెలుగుదేశం పార్టీకి చెందిన పలువురు మహిళా శక్తి సభ్యులు గ్రామ కమిటీ అధ్యక్షుడు జయబాబు ఆధ్వర్యంలో ఇంటింటికి తిరిగి చంద్రబాబు ప్రకటించిన భవిష్యత్తుకు గ్యారంటీ, మహిళా శక్తి పథకాలను వివరిస్తూ ఇంటింటికి కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కందా సంధ్యానందం, కాకిలేటి రాయుడు తదితరులు పాల్గొన్నారు.

తిల్లపూడికి సిబిఐ అధికారి బండి పెద్దిరాజు

విశాలాంధ్ర - పాలకొల్లు: పాలకొల్లు మండలం తిల్లపూడి గ్రామానికి చెందిన ప్రముఖ రంగస్థల నటుడు చెల్లుబోయిన రామిశెట్టి భార్య చెల్లుబోయిన లక్ష్మీ నరసమ్మ ప్రథమ వర్ధంతి కార్యక్రమానికి సిబిఐ ఏఎస్పి బండి పెద్దిరాజు హాజరయ్యారు. ఈయన రంగస్థల కళాకారుడు రామిశెట్టికి స్వయంగా అల్లుడు. తన అత్తగారి సంవత్సరికం కావడంతో తిల్లపూడి గ్రామానికి వచ్చినట్లు తెలుస్తోంది. కార్యక్రమంలో భాగంగా తన అత్త, లక్ష్మీ నరసమ్మ చిత్రపటానికి ఆల్ మదీనా ఫౌండేషన్ అధ్యక్షులు, హాజీ షేక్ ధరమ్ మదీనా తో కలసి పూలమాలలు వేసారు. ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో, చెల్లుబోయిన రామిశెట్టి, ఉద్దరాజు రవీంద్ర వర్మ, కడలి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ జలదీక్ష

విశాలాంధ్ర - సామర్లకోట : నారా చంద్రబాబు నాయుడు పై తప్పుడు కేసులు పెట్టి అక్రమ అరెస్టు చేశారంటూ తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో గోదావరి కాలువలో జల దీక్ష చేపట్టి జగన్ ప్రభుత్వానికి నిరసన వ్యక్తం చేశారు. తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు అడబాల కుమారస్వామి, కార్యదర్శి బడుగు శ్రీకాంత్, రాష్ట్ర రైతు సంఘం నాయకులు కంటే బాబు, సామర్లకోట తెలుగు యూత్ అధ్యక్షుడు వల్లూరు దొరబాబు, పెద్దాపురం మాజీ మున్సిపల్ చైర్మన్ రాజా సూరిబాబు రాజు, గుమ్మల రామకృష్ణ, ఎలిశెట్టి నాని కౌన్సిలర్ బలుసు వాసు తదితరుల ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో నిమ్మకాయల చినరాజప్ప కుమారుడు నిమ్మకాయల రంగనాథ్ పాల్గొని నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నిమ్మకాయల కిరణ్, మన్యం రమేష్, పెద్దాపురం నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు, తెలుగుదేశం పార్టీ మహిళా శక్తి నాయకులు భారీగా పాల్గొన్నారు.

జగనన్న ఆరోగ్య సురక్ష జగతికి రక్ష

విశాలాంధ్ర - కరప : కరప మండలం వేలంగి మెర్లాస్ జిల్లా ప్రజా పరిషత్ హైస్కూలులో గ్రామ సర్పంచ్ సవిలే నీలిమ రాజేష్ అధ్యక్షతన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహించినట్టు సర్పంచ్ నిర్మల రాజేష్ తెలిపారు. ఈ కార్యక్రమానికి ఎంపీపీ పెంకే శ్రీలక్ష్మి సత్తిబాబు, జెడ్పీటీసీ వై.సుబ్బారావు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. జగనన్న ఆరోగ్య సురక్ష ద్వారా పేద ప్రజలకు ఉచిత వైద్యం అందిస్తున్నట్టు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ డాక్టర్ శ్రీనివాస్ నాయక్, డాక్టర్ సౌజన్య, డాక్టర్ బోండా వెంకన్న రావు, ఎంపీటీసీ కొప్పిశెట్టి మంగయ్యమ్మ ,కుంచే అయ్యన్న, గరగ జెమ్మి, పంచాయతీ కార్యదర్శి పబ్బినీడి శ్రీనివాసరావు, పాలిక సూరిబాబు, జీలకర్ర దుర్గారావు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సింహాద్రిపురం రోడ్డుకు శంకుస్థాపన

విశాలాంధ్ర - కిర్లంపూడి : కిర్లంపూడి మండలం జగపతినగరం నుండి సింహాద్రిపురం వరకు రోడ్డు అభివృద్ధి పనులకు జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల చంటిబాబు, ఎంపీపీ తోట రవి శంకుస్థాపన చేసి శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. రోడ్డు శంఖుస్థాపనకి విచ్చేసిన ఎమ్మెల్యే జ్యోతుల చంటిబాబుకి, వైస్సార్సీపీ శ్రేణులు సర్పంచ్ కాలపురెడ్డి పాపయమ్మ విశ్వనాథం, ఎంపీటీసీ సభ్యులు నంది భాగ్యవతి వెంకట్రావు, సచివాలయం కన్వీనర్ నంది బాలకృష్ణ ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చంటిబాబు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి సూచనలతో సుమారు 34లక్షల వ్యయంతో డిఎంఎఫ్ నిధులతో ఈ రోడ్డుని అభివృద్ధి పరచిన అనంతరం నిధులు సమీకరించి తారు రోడ్డు వేయడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో వైస్సార్సీపీ నాయకులు తోట గాంధీ, జనపురెడ్డి బాబు, చదలవాడ బాబీ, దోమాల గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.